# శ్రీ ఆంజనేయస్వామి పూజా విధానము




ధనిష్ఠ



ఆపదామపహర్తారం
దాతారం సర్వసంపదామ్ ।
లోకాభిరామం శ్రీరామం
భూయో భూయో నమామ్యహమ్ ॥

శ్రీ రామ రామ రామేతి
రమే రామే మనోరమే ।
సహస్రనామ తత్తుల్యం
రామనామ వరాననే ॥

నమః కోదండహస్తాయ
సంధీకృత శరాయచ ।
ఖండితాఖిల దైత్యాయ
రామా ఆపన్నివారిణే ॥

# శ్రీ ఆంజనేయస్వామి పూజా విధానము

## (షోడశోపచార సహితము)



ధనిష్ఠ

ప్రథమ ముద్రణ : 2013 'శ్రీ రామనవమి'
ద్వితీయ ముద్రణ : 2018 'శ్రీ రామనవమి'

ప్రతులు : 1,000

వెల : రూ॥ **35-00**

ప్రాప్తిస్థానము :
**ధనిష్ఠ పబ్లికేషన్స్,**
15-7-1, ఏంజిల్స్ ఎన్‌క్లేవ్,
కృష్ణనగర్, విశాఖపట్నం - 530 002.
ఫోన్ : 0891-2701531, 2509154.
e-mail : www.dhanistha.org.
info@dhanistha.org.

ISBN : 978-81-89467-82-1

ముద్రణ :
**సత్యం ఆఫ్‌సెట్ ఇంప్రింట్స్**
మధురానగర్, విశాఖపట్నం.
ఫోన్ : 0891-2796538, 984 999 6538.

# ధనిష్ఠ

"ధనిష్ఠ" అనగా ధనపూరిత దివ్య వాయువు. ధన మనగ దివ్య సంపద. అది కేవలము డబ్బు కాదు. డబ్బుతో సంపదను కొలువలేము, కొనలేము. సంపద జీవన వైభవమునకు సంబంధించినది. మన శ్రుతులలో అగ్ని, వాయువు, ఇంద్రుడు, బృహస్పతి యిత్యాది దివ్య ప్రజ్ఞలను ధన మనిరి. ఆర్షవిజ్ఞానమే నిజమైన ధనము. అట్టి ధనమును కూర్పుచేసి వ్యాప్తి చేయుటకు 'ధనిష్ఠ' 1992లో జనించినది.

"ధనిష్ఠ" మాస్టర్ పార్వతీకుమార్‌గారి వాక్కును సి.డి., ఆడియో, వీడియో క్యాసెట్ల రూపములోను, పుస్తకముల రూపములోను భద్రపరచి సత్సాధకుల కందించునట్టి యజ్ఞార్థ కర్మను చేపట్టినది.

"ధనిష్ఠ" ఒక చక్కని గ్రంథాలయమును, ధ్యాన మందిరమును, సద్గోష్ఠికై వలసిన ప్రశాంత వాతావరణమును- ''జగద్గురు మందిరము''గ ఏర్పరచి, ఆసక్తి కలవారికి ధ్యానము, స్వాధ్యాయము నేర్పుచున్నది.

# విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| | ముందుమాట | .... | 5 |
| 1. | పరాశరకృత హనుమద్ ప్రార్థనా శ్లోకములు | | 13 |
| 2. | శ్రీ ఆంజనేయస్వామి పూజా విధానము .... | | 19 |
| 3. | శ్రీ మన్యుసూక్తము | .... | 30 |
| 4. | శ్రీ ఆంజనేయ అష్టోత్తరశతనామ స్తోత్రము | | 40 |
| 5. | శ్రీ హనుమత్కవచమ్ | .... | 51 |
| 6. | శ్రీ హనుమాన్ చాలీసా | .... | 56 |
| 7. | శ్రీ హనుమంతుని గుణగానము | .... | 65 |
| 8. | శ్రీ ఆంజనేయ దండకము | .... | 66 |
| 9. | శ్రీరామదూతం శిరసా నమామి | .... | 69 |
| 10. | బాల రామాయణము | .... | 78 |

మాస్టర్ పార్వతీకుమార్
భౌగోళిక గౌరవాధ్యక్షులు,
జగద్గురుపీఠం.



## ముందుమాట

**శ్రీ** ఆంజనేయుడు సర్వసిద్ధి ప్రదాత, సకల సౌభాగ్య ప్రదాత మరియు ఐశ్వర్యదాత. అతడు ఎంత ప్రసన్నుడో అంత వీరుడు కూడా! అసురులకు భయంకరుడు. సురులకు మిత్రుడు. మానవులకు జగద్గురువు. అతడిని ఇష్టపడని దైవము లేడు. శివతేజముతో వాయువు వాహికగా, కేసరి తండ్రిగా, పరమ పవిత్రమైన అంజనీదేవి తల్లిగా జన్మించుటచేత అతడు శంకర నందనుడు, వాయుపుత్రుడు, కేసరీ తనయుడు మరియు ఆంజనేయుడని ప్రసిద్ధి గాంచాడు. అతడు పుట్టుకతోనే కాంచన దేహము కలవాడు. అభేద్యుడు, అవధ్యుడు, చిరంజీవి మరియు వజ్రకాయుడు. కనుకనే 'భజరంగబలి' అనే నామము కూడా సంతరించినది. 'భజరంగబలి' అనగా 'వజ్రాంగబలి' అని అర్థము.

చిన్నతనముననే సూర్యుని మ్రింగజూచిన వాడు, మ్రింగి వదలినవాడు. బ్రహ్మాదుల ప్రశంసలను, వరములను పొందినవాడు.

సూర్యుని అనుసరించుచూ సమస్త వేద వేదాంగములను, జ్ఞానమును, వైరాగ్యమును, యోగమును మరియు అనన్యభక్తిని సాధించిన అగ్రగణ్యుడు. సూర్యారాధకులు ఉండవచ్చుకాని, సూర్యుని అనుసరించుచూ విద్యనేర్చుట ఎవ్వరూ చేయలేని పని. అతడు సాక్షాత్తు రుద్రుడే! కనుకనే రావణునికి భయము కలిగించి హెచ్చరిక నిచ్చాడు. రావణవధ రామకార్యమైనది కనుక వధించక వదలినాడు. అతడు అజేయుడు. రామునిచే ప్రశంసింపబడిన ఏకైక సిద్ధుడు హనుమంతుడు. హనుమంతుని ప్రప్రథమంగా చూచిన రాముడు లక్ష్మణుని హెచ్చరించి ఇట్లు పలికెను. “లక్ష్మణా! ఈ వచ్చినవాడు బ్రాహ్మణ రూపమున ఉన్న హనుమ. అతడు వేదపారంగతుడు, మహాపండితుడు, మహాభక్తుడు, జ్ఞాని, మహాయోగి మరియు సర్వవిదుడు అయిననూ అత్యంత వినయవంతుడు. ఇంతేకాక అతడు మహాశూరుడు, అసాధ్యమనునది లేనివాడు, ధర్మాత్ముడు కాన అతనితో ఆత్మీయంగా మాట్లాడవలెను సుమా!”

అట్లే మృతసంజీవని తెచ్చి లక్ష్మణుని మూర్ఛనుండి ముక్తుని చేసినపుడు శ్రీరాముడు హనుమంతుని కౌగలించుకొని ఇట్లు పలికెను. “ఈనాడు నీవు లక్ష్మణుని రక్షింపకుండనిచో రాముడు ఉండెడివాడు కాడు. రాముడు లేడని తెలిసినచో సీత యుండెడిది కాదు. ఈ వార్తను విన్నప్పుడు భరతుడు మరణించును. భరతుడు మరణించిన వెంటనే

శత్రుఘ్నుడు కూడా మరణించును. ఇలానే మా తల్లులందరూ మరణించెడివారు. హనుమా! నీ వీ కార్యము చేసి యుండనిచో రఘువంశము అంతమై యుండెడిది. అట్టి నీకు నే నేమివ్వగలవాడను? ఇదే నా సర్వస్వము అనుకొనుము" అని గాఢముగా హనుమను రాముడు ఆలింగనము చేసుకున్నాడు. అలా పరమాత్మచే ప్రశంసింప బడిన బ్రహ్మాజ్ఞాని హనుమంతుడు.

హనుమంతుని విజయములు కోకొల్లలు. నాటికి, నేటికి, ఏనాటికీ భూమిపై రామనామము ఉన్నంతవరకు వసియించి ఉండుటకు నిశ్చయించుకొన్నవా డతడు. జీవులను అనుగ్రహించుటలో అమిత వాత్సల్యవంతుడు, వేగవంతుడు కూడా. కనుకనే హనుమ ప్రార్థనము సర్వశుభంకరము. భూతములు, ప్రేతములు, పిశాచములు హనుమంతుని ప్రభకు ఆమడదూరములో వుండును. హనుమ ప్రార్థనము చేయువారిని తాకజాలవు. రోగములు కూడా జీవులను హరించవు. కార్యములు విజయవంత మగును. అష్టసిద్ధులు అతని హస్తగత మగుటచే హనుమ భక్తులకు ధర్మ, అర్థ, కామ, మోక్షములను ప్రసాదించగలవాడు.

గ్రహచారమున రాహు-కేతువులు, శని-కుజులు జీవులను వారి వారి కర్మానుసారము బాధించును కానీ ఈ నాలుగు గ్రహములు

హనుమ భక్తుల జోలికి పోరు. హనుమంతుడు అందరికీ పూజ నీయుడే. అర్జునుని రథముపై హనుమంతుడు ఆశీనుడై వుండుట కృష్ణుడొక్కడికే జ్ఞప్తియందు వుండెడిది. "జెండాపై కపిరాజు" అని పలికినవాడు శ్రీకృష్ణుడే. అర్జునుని శరములకు హనుమంతుడు ఇనుమడించిన బలమును గూర్చి విజయము కలిగించినాడు. శ్రీకృష్ణాంజనేయులే అర్జునుని విజయమునకు సూత్రధారులు.

ఇట్లు హనుమద్విషయములు ఎన్నియైననూ చెప్పకొన వచ్చును. శ్రద్ధాళువగు భక్తునికి ప్రేరణ ఇనుమడించుటకే ఈ వాక్యములు.

రామాద్రియందు అభయాంజనేయుడు అభయహస్తమును ధరించి రక్షకుడై, ధీరుడై, అతి ప్రసన్నుడై, అతి గంభీరుడై బృహత్తర ముగ ముప్పదిమూడు (33) అడుగుల ఎత్తున సాన్నిధ్యము నిచ్చు చున్నాడు. తూర్పు సముద్రమును వీక్షించు చున్నట్లుగ అతి ప్రశాంతుడై దర్శన మిచ్చుచూ భక్తుల కోర్కెలను తీర్చుచున్నాడు. ఒక పుష్కర కాలమున రామాద్రి యందలి హంసవనమున ఎన్నియో శుభప్రదము లగు కార్యక్రమములు నిర్వర్తింపబడుటలో అభయాంజనేయుని అదృశ్య హస్త మున్నదని చెప్పక తప్పదు.

శ్రీ విళంబి నామ సంవత్సర చైత్ర శుద్ధ నవమినాడు హంసవన పుణ్యక్షేత్రమునందు అతివైభవముగా జరుగు **"శ్రీ సీతారామ కళ్యాణ**

**మహోత్సవ"** సందర్భమున **"శ్రీ ఆంజనేయ స్వామి పూజా విధానము"** ద్వితీయ ముద్రణము ఆవిష్కరింపబడు చున్నది. ప్రతి సంవత్సరము రామకళ్యాణము సందర్భముగా 'ధనిష్ఠ' ఒక పూజా విధానమును ముద్రించి ఆస్తిక జనులకు అందించు చున్నది. ప్రస్తుత ముద్రణమును **శ్రీ వి.వి. రఘుపతిరావు దంపతి** సమర్పించిరి. వారికి, వారి కుటుంబము నకు, 'ధనిష్ఠ' కార్యకర్తల కుటుంబములకు ఆంజనేయ స్వామి సర్వతో ముఖమగు వృద్ధిని, సిద్ధిని యీయవలెనని హృదయ పూర్వక ప్రార్థనము.

ఈ పూజా విధానము పురుషసూక్త విధానమున ఏర్పరచ బడినది. అభిషేక సమయమున, ఉపచార సమయమున 'మన్యు సూక్తము' ఏర్పరచుట జరిగినది. మన్యుసూక్తము ఆంజనేయునికి అత్యంత ప్రీతికరమగు సూక్తము. స్తోత్ర పఠనమునకై అత్యంత ప్రసిద్ధ మగు స్తోత్రములను మాత్రమే ఎన్నుట జరిగినది. కీర్తనకై హనుమత్క వచమ్, హనుమాన్ చాలీసా, శ్రీరామదూతం శిరసానమామి, దండకము, బాల రామాయణము కూడ చేర్చబడినవి. వీలువెంబడిని పిల్లలకు యీ కీర్తనములు, స్తోత్రములను తలిదండ్రులు నేర్పించినచో వారు కృతకృత్యులు కాగలరు.

"దేవతా ప్రార్థనము షోడశోపచార విధానమున గావించుట వలన ఆస్తికుల జీవితములందు షోడశ కళ లేర్పడగలవని, కలి

యుగమున యిది ప్రధానమని” శ్రీకృష్ణుడు ఉద్ధవునికి బోధించినాడు. ఆసక్తి మేరకు నిత్యమూ తమ ఇష్టదైవమును గాని, కులదేవతను గాని, గురుదేవునకు గాని షోడశోపచార పూజ చేయు గృహస్థులకు సమస్తమూ అనుకూలమై, జీవితము పరిపూర్ణమై సాగును. పండ్రెండు (12) దేవతా పూజా విధానములను అందించిన ‘ధనిష్ఠ’ ముఖ్య ఉద్దేశ్యమిదియే! ఆంజనేయుని పూజ మంగళవారము, శనివారము మరియు శనిత్రయోదశినాడు మిక్కిలి ప్రశస్తమని గమనించగలరు.

శ్రీవిళంబి
చైత్ర శుద్ధ నవమి

**- పార్వతీకుమార్**




శ్రీశ్రీశ్రీ అవధూతేంద్ర సరస్వతీ స్వామి
(సియా రఘువర్ దాస్)

# పరాశరకృత హనుమద్ ప్రార్థనా శ్లోకములు

## 1. ప్రార్థన

గురురేవ పరం దైవం గురురేవ పరంతపః ।
గురురేవ పరం ధ్యానం నగురోరధికం భువి ॥

మనోస్సదా శివ ఋషిః ఛందో అమృత విరాడ్తతః ।
పంచాననవిరాట్ రూపి హనుమాన్ దేవతాభవే ॥

హ్రాం బీజం చేవ హ్రీం శక్తిః హ్రూం కీలకం ఇతీరితం ।
షడంగ మాచరేత్ పశ్చాత్ షడ్ దీర్ఘయుత మాయయ ॥

పంచాస్య మచ్యుత మనేక విచిత్ర వీర్యం ।
శంఖాది చక్ర విధృతం కపిరాజవర్యం ॥

పీతాంబరాది మకుటై రూప శోభితాంగం ।
పింగాక్ష మాద్యమనిశం మనసా స్మరామి ॥

మర్కటేశ మహోత్సాహ సర్వశోక వినాశన ।
శత్రూన్ సంహార మాం రక్ష శ్రియం దాపయమే అచ్యుత॥

## 2. పంచముఖ హనుమద్ మంత్రము

ఓం, ప్రౌం, క్ష్రౌం,

క్ష్రౌమ్ర్యం, గ్లౌం, హ్సౌం

మహా బలాయ నమః

పంచవదనాయ హనుమతే

ఖే ఖే హూం ఫట్ స్వాహా ॥ (5 మార్లు పఠించాలి)

## 3. హనుమన్మంత్రమ్

(నూట తొంభై ఆరు అక్షరముల మంత్రం)

1. ఓం హరి మర్కట మర్కటాయ స్వాహా ॥
2. ఓం నమః పంచవదనాయ ।
   పూర్వ కపిముఖే సకల శత్రు సంహరణాయ ।
   ప్రౌం మహాబలాయ స్వాహా ॥
   (తూర్పు - హనుమంతుడు)

3. ఓం నమః పంచవదనాయ ।
దక్షిణ ముఖే కరాల నృసింహాయ ।
క్ష్రౌం సకల భూత ప్రమథనాయ స్వాహా ॥
(దక్షిణము-నరసింహుడు)

4. ఓం నమః పంచవదనాయ ।
పశ్చిమ ముఖే వీర గరుడాయ ।
క్ష్రౌమ్యం సకల విషహరాయ స్వాహా ॥
(పడమర-గరుడుడు)

5. ఓం నమః పంచవదనాయ ।
ఉత్తరముఖే ఆదివరాహాయ ।
గ్లౌం సకల సంపత్కరాయ స్వాహా ॥
(ఉత్తరం-వరాహుడు)

6. ఓం నమః పంచవదనాయ ।
ఊర్ధ్వ ముఖే హయగ్రీవాయ ।
హ్సౌం సకలజన వశీకరణాయ స్వాహా ॥
(ఊర్ధ్వమ్-హయగ్రీవుడు)

7. ఓం నమో భగవతే ఆంజనేయాయ ।
మహా బలాయ । హనుమతే స్వాహా ॥
(హనుమంతుడు)

## 4. హనుమదర్ఘ్య ప్రదాన మంత్రం

(అర్ఘ్యమిస్తూ పఠించాలి)

1. జలాధీనా కృషిస్సర్వా । భక్తాధీనం తు దైవతం ।
సర్వం హనుమతో అధీనం ఇతిమేనిశ్చితామతిః ॥
శ్రీ హనుమంజయ హనుమన్మయ జయహనుమన్ ।
ఇదమర్ఘ్యం సమర్పయామి ॥
2. హనుమా కల్పవృక్షోమే । హనుమాన్మమ కామధుక్ ।
చింతామణిస్తు హనుమాన్ । కోవిచారః? కుతోభయం?॥
శ్రీ హనుమంజయ హనుమన్మయ జయహనుమన్ ।
ఇదమర్ఘ్యం సమర్పయామి ॥
3. దశమ్యాం మందయుక్తాయాం । కృష్ణాయాం మాసిమాధవే ।
పూర్వాభాద్రాఖ్య నక్షత్రే । వైధృతౌ హనుమానభూత్॥

శ్రీ హనుమంజయ హనుమన్మయ జయహనుమన్ ।
ఇదమర్ఘ్యం సమర్పయామి ॥

**4.** జాతః కపికులాంభోధౌ । స్వర్ణ రంభా వనాశ్రయః ।
భక్త సంరక్షణార్థాయ । గృహాణాఖ్యం నమోస్తుతే ॥
శ్రీ హనుమంజయ హనుమన్మయ జయహనుమన్ ।
ఇదమర్ఘ్యం సమర్పయామి ॥

**5.** దుష్టానామ్ శిక్షణార్థాయ । శిష్టానామ్ రక్షణాయచ
రామకార్యార్థ సిద్ధ్యర్థం । జాతః శ్రీ హనుమాన్కపిః ॥
శ్రీ హనుమంజయ హనుమన్మయ జయహనుమన్ ।
ఇదమర్ఘ్యం సమర్పయామి ॥

**6.** అంజనా గర్భసంభూత । హనుమాన్పవనాత్మజ ।
గృహాణార్ఘ్యం మయాదత్తం । కపివర్య నమోస్తుతే ॥
శ్రీ హనుమంజయ హనుమన్మయ జయహనుమన్ ।
ఇదమర్ఘ్యం సమర్పయామి ॥

7. పూర్వాభాద్రా కుంభరాశౌ । మధ్యాహ్నే కర్కాటాంశకే।
కౌండిన్యవంశే సంజాతో । హనుమానంజనోద్భవః ॥
శ్రీ హనుమంజయ హనుమన్మయ జయహనుమన్ ।
ఇదమర్ఘ్యం సమర్పయామి ॥

8. శ్రీశబ్దాద్ధనుమచ్ఛబ్దో । జయశబ్దస్తతః పరమ్ ।
హనుమంజయ శబ్దంహి । సంపూతీకరణం పరః ॥
శ్రీ హనుమంజయ హనుమన్మయ జయహనుమన్ ।
ఇదమర్ఘ్యం సమర్పయామి ॥

9. జయద్వయ అవధిశ్చోర్ధ్వం । హనుమన్నామ వైతతః ।
మంత్రో అయం షోడశార్ణస్తు । మహాపాతక నాశకః ॥
శ్రీ హనుమంజయ హనుమన్మయ జయహనుమన్ ।
ఇదమర్ఘ్యం సమర్పయామి ॥

## 5. షోడశాక్షరీ జయ మంత్రము

శ్రీ హనుమంజయ హనుమన్మయ జయ హనుమన్.

(16 సార్లు పఠించాలి)

# శ్రీ ఆంజనేయస్వామి పూజా విధానము

(దేవుని ముందు దీపమును వెలిగించి, అగరొత్తులను వెలిగించవలెను.)

ఓం కేశవాయ స్వాహా, ఓం నారాయణాయ స్వాహా, ఓం మాధవాయ స్వాహా (ఈ మూడు నామములు చదువుచు మూడుసార్లు నీటితో ఆచమనము చేయవలెను), గోవిందాయ నమః, విష్ణవే నమః, మధుసూదనాయ నమః, త్రివిక్రమాయ నమః, వామనాయ నమః, శ్రీధరాయ నమః, హృషీకేశాయ నమః, పద్మనాభాయ నమః, దామోదరాయ నమః, సంకర్షణాయ నమః, వాసుదేవాయ నమః, ప్రద్యుమ్నాయ నమః, అనిరుద్ధాయ నమః, పురుషోత్తమాయ నమః, అధోక్షజాయ నమః, నారసింహాయ నమః, అచ్యుతాయ నమః, జనార్దనాయ నమః, ఉపేంద్రాయ నమః, హరయే నమః, శ్రీ కృష్ణాయ నమః.

(తరువాత తన చుట్టును నీరు జల్లుచు ఈ మంత్రము చదువవలెను.)

ఉత్తిష్ఠంతు భూత పిశాచాః ఏతే భూమి భారకాః ।
ఏతేషా మవిరోధేన బ్రహ్మ కర్మ సమారభే ॥

(ప్రాణాయామము)

ఓం భూః, ఓం భువః, ఓగ్ం సువః, ఓం మహః, ఓం జనః, ఓం తపః, ఓగ్ం సత్యమ్, ఓం తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి । ధియో యో నః ప్రచోదయాత్ । ఓ మాపో జ్యోతీ రసోఽ మృతం బ్రహ్మ భూర్భువస్సువరోమ్॥

(సంకల్పము)

మమ ఉపాత్త సమస్త దురితక్షయ ద్వారా శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం, శుభే శోభనే ముహూర్తే, శ్రీ మహావిష్ణో రాజ్ఞయా, ప్రవర్తమానస్య, అద్యబ్రహ్మణః, ద్వితీయ పరార్థే, శ్వేత వరాహకల్పే, వైవస్వత మన్వంతరే, కలియుగే, ప్రథమపాదే, జంబూద్వీపే, భరతవర్షే, భరతఖండే, మేరోర్దక్షిణ దిగ్భాగే, శ్రీశైలస్య ఈశాన్య ప్రదేశే, (ఇక్కడ ఏ రెండు నదుల మధ్యలో నున్న

ఆ రెండు నదుల పేర్లు చెప్పవలెను.).... మధ్యప్రదేశే, మమ శోభన గృహే, సమస్త దేవతా బ్రాహ్మణ హరిహర గురుచరణ సన్నిధౌ, అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన..... నామ సంవత్సరే...... ఆయనే* ..... ఋతౌ .... మాసే...... పక్షే ....... తిథౌ ..... వాసరే ...... శుభనక్షత్రే శుభయోగే శుభకరణ ఏవంగుణ విశేషణ విశిష్టాయాం శుభతిథౌ మమ ఉపాత్త సమస్త దురితక్షయ ద్వారా, శ్రీఆంజనేయస్వామి ప్రీత్యర్థం, శ్రీ ఆంజనేయ దేవతా ముద్దిశ్య షోడశోపచార పూజాం కరిష్యే. (నీటిని ఉంగరపు వ్రేలితో స్పృశించవలెను.)

---

*డిసెంబరు 22 నుండి జూన్ 21 వరకు ఉత్తరాయణము, జూన్ 22 నుండి డిసెంబరు 21 వరకు దక్షిణాయనము.

చైత్ర, వైశాఖములు - వసంత ఋతువు, జ్యేష్ఠ, ఆషాఢములు - గ్రీష్మ ఋతువు, శ్రావణ, భాద్రపదములు - వర్ష ఋతువు, ఆశ్వయుజ, కార్తీకములు - శరదృతువు, మార్గశిర, పుష్యములు - హేమంత ఋతువు, మాఘ, ఫాల్గుణములు - శిశిర ఋతువు.

ఆదివారము - భానువాసరే; సోమ - ఇందువాసరే; మంగళ - భౌమవాసరే; బుధ - సౌమ్యవాసరే; గురు - బృహస్పతివాసరే; శుక్ర - భృగువాసరే; శని - స్థిరవాసరే.

(ఈ క్రింది శ్లోకములు చదివి శుద్ధోదకమును దేవునిపై, తనపై, పూజా సామాగ్రిపై చల్లవలెను.)

గంగేచ యమునే చైవ గోదావరి సరస్వతీ ।
నర్మదా సింధు కావేరీ జలేఽస్మిన్ సన్నిధింకురు ।
కావేరీ తుంగభద్రా చ, కృష్ణవేణ్యా చ గౌతమీ ।
భాగీరథీతి విఖ్యాతాః పంచగంగాః ప్రకీర్తితాః ॥

ఆయాన్తు మమ దురితక్షయ కారకాః । శ్రీ ఆంజనేయ స్వామి పూజార్థం శుద్ధోదకేన దేవం, ఆత్మానం, పూజా ద్రవ్యాణి సంప్రోక్ష్య ॥

## ధ్యానము

**ఓం మారుతయే నమః ।**

***హనుమ :***

మనోజవం మారుతతుల్యవేగం
జితేన్ద్రియం బుద్ధిమతాం వరిష్ఠమ్

వాతాత్మజం వానరయూధముఖ్యం
శ్రీరామదూతం శిరసా నమామి ॥

హనుమా నంజనాసూనుః వాయుపుత్రో మహాబలః ।
రామేష్టః ఫల్గుణసఖః పింగాక్షో ఽమిత విక్రమః ॥
ఉదధి క్రమణశ్చైవ సీతాశోక వినాశకః ।
లక్ష్మణ ప్రాణదాతాచ దశగ్రీవస్య దర్పహా ॥
ఏవం ద్వాదశనామాని కపీంద్రస్య మహాత్మనః ॥

*సీతాదేవి :*

యుద్ధ్యాననిర్ధూతవియోగవహ్నిర్విదేహబాలా
విబుధారివన్యామ్ ।
ప్రాణాన్ దధే ప్రాణమయం ప్రభుం తం శ్రీజానకీ
జీవనమానతోఽస్మి ॥

*శ్రీరాముడు :*

శ్రీరాఘవం దశరథాత్మజ మప్రమేయం
సీతాపతిం రఘుకులాన్వయ రత్నదీపమ్ ।

ఆజానుబాహు మరవిందదళాయతాక్షం
రామం నిశాచర వినాశకరం నమామి ॥

***జయ మంత్రము :***

జయ త్యతిబలో రామో లక్ష్మణశ్చ మహాబలః ।
రాజా జయతి సుగ్రీవో రాఘవేణాభిపాలితః ॥

దాసోహం కోసలేంద్రస్య రామ స్యాక్లిష్ట కర్మణః ।
హనుమాన్ శత్రుసైన్యానాం నిహంతా మారుతాత్మజః ॥

న రావణసహస్రం మే యుద్ధేప్రతిబలం భవేత్ ।
శిలాభి స్తుప్రహరతః పాదపైశ్చ సహస్రశః ॥

అర్ధయిత్వా పురీం లంకా మభివాద్య చ మైథిలీం ।
సమృద్ధార్థో గమిష్యామి మిషతాం సర్వరక్షసామ్ ॥

***హనుమత్ గాయత్రి :***

ఆంజనేయాయ విద్మహే । వాయుపుత్రాయ ధీమహి ।

తన్నో హనుమత్ ప్రచోదయాత్ ॥

శ్రీ ఆంజనేయస్వామినే నమః । ధ్యాయామి ॥

**ఆవాహనము**

ఓం సుగ్రీవసఖాయ నమః ।

సహస్రశీర్షా పురుషః । సహస్రాక్ష స్సహస్రపాత్ । స భూమిం విశ్వతో వృత్వా । అత్యతిష్ఠ ద్దశాంగుళమ్ ॥

శ్రీ ఆంజనేయస్వామినే నమః । ఆవాహయామి॥ (దేవునిపై అక్షతలుంచవలెను.)

**ఆసనము**

ఓం అంగదమిత్రాయ నమః ।

పురుష ఏవేదగ్ం సర్వం । యద్భూతం యచ్చభవ్యం । ఉతామృతత్వ స్యేశానః । యదన్నే నాతిరోహతి ॥

శ్రీ ఆంజనేయస్వామినే నమః । సువర్ణ రత్నఖచిత సింహాసనం సమర్పయామి ॥ (అక్షత లుంచవలెను.)

## పాద్యము

**ఓం రామదాసాయ నమః ।**

ఏతావానస్య మహిమా । అతో జ్యాయాగ్ంశ్చ పూరుషః।
పాదోఽస్య విశ్వాభూతాని । త్రిపా దస్యాఽమృతం దివి॥

శ్రీ ఆంజనేయస్వామినే నమః । పాదయోః పాద్యం సమర్పయామి ॥ (జలములు చల్లవలెను.)

## అర్ఘ్యము

**ఓం అక్షఘ్నాయ నమః ।**

త్రిపాదూర్ధ్వ ఉదైత్పురుషః । పాదోఽస్యేహాభవాత్పునః।
తతో విష్వ జ్వ్యక్రామత్ । సాశనానశనే అభి ॥

శ్రీ ఆంజనేయస్వామినే నమః । హస్తయో రర్ఘ్యం సమర్పయామి ॥ (పువ్వుతో జలము చల్లవలెను.)

నమః సర్వభూతాత్మనే శ్రీ ఆంజనేయస్వామినే నమః । ఇతి పీఠం సమర్పయామి ॥ (దేవుని చుట్టు అక్షతలు చల్లవలెను)

## ఆచమనీయము

**ఓం లంకాదహనాయ నమః ।**

తస్మా ద్విరా డజాయత। విరాజో అధిపూరుషః। సజాతో అత్యరిచ్యత । పశ్చాద్భూమి మధోపురః ॥

శ్రీ ఆంజనేయస్వామినే నమః । ముఖే ఆచమనీయం సమర్పయామి ॥

## స్నానము

**ఓం సంజీవన గాహర్త్రే నమః ।**

యత్పురుషేణ హవిషా । దేవా యజ్ఞ మతన్వత । వసంతో అస్యాసీ దాజ్యమ్ । గ్రీష్మ ఇధ్మ శ్శరద్ధవిః ॥

**పంచామృత స్నానం :**

***పాలతో :***

ఆప్యాయస్వ సమేతు తే విశ్వతస్సోమవృష్ణియం । భవా వాజస్య సంగథే ॥ క్షీరేణ స్నపయామి ॥

పెరుగుతో :

దధిక్రావ్ణ్ణో అకారిషం జిష్ణోరశ్వస్య వాజినః। సురభినో ముఖాకరత్ప్రణ ఆయూగ్ంషితారిషత్॥ దధ్నా స్నపయామి॥

నేతితో :

శుక్రమసి జ్యోతిరసి తేజోఽసి దేవోవస్సవితోత్పునా త్వచ్ఛిద్రేణ పవిత్రేణ వసో స్సూర్యస్య రశ్మిభిః । ఆజ్యేన స్నపయామి ॥

తేనెతో :

మధువాతా ఋతాయతే మధుక్షరంతి సింధవః। మాధ్వీర్న స్సంత్వోషధీః । మధునక్త ముతోషసి మధు మత్పార్థివగ్ం రజః। మధుద్యౌరస్తునః పితా మధుమాన్నో వనస్పతి ర్మధుమాగ్ం అస్తు సూర్యః। మాధ్వీర్గావో భవంతునః॥ మధునా స్నపయామి ॥

*శర్కరతో :*

స్వాదుః పవస్వ దివ్యాయ జన్మనే స్వాదురింద్రాయ సుహవీతు నామ్నే। స్వాదుర్మిత్రాయ వరుణాయ వాయవే బృహస్పతయే మధుమాగ్ం అదాభ్యః ॥ శర్కరయా స్నపయామి ॥

*ఫలోదకముతో :*

యాః ఫలినీర్యా అఫలా అపుష్పాయాశ్చ పుష్పిణీః బృహస్పతి ప్రసూతా స్తానో ముంచస్త్వగ్ం హసః ॥ ఫలోదకేన స్నపయామి ॥

తీర్థోదకైః కాంచనకుంభ సంస్థై స్సువాసితైర్దివ్య సుమంత్ర పూతైః। మయార్పితం స్నానవిధిం గృహాణ పాదాబ్జ నిష్ఠ్యూతనదీ ప్రవాహః ॥

*శుద్ధోదకముతో :*

ఓం ఆపోహిష్ఠామయోభువః । తాన ఊర్జే దధాతన ।

మహేరణాయ చక్షసే । యోవశ్శివతమో రసః । తస్య భాజయ తేహనః । ఉశతీరివ మాతరః । తస్మా అరంగ మామవో । యస్యక్షయాయ జిన్వథ । ఆపో జనయథాచనః॥

# శ్రీ మన్యుసూక్తమ్

యస్తేమన్యో ఇతి సప్త ఋచస్య సూక్తస్య । తాపసపుత్రో వసిష్ఠఋషిః । జగతీ ఛందః । తాపసో మన్యుర్దేవతా । ద్వితీయా సప్తమిత్రిష్టుప్ । త్వయా మన్యో ఇతి సప్త ఋచస్య సూక్తస్య । తాప సోమన్యుర్ ఋషిః । మన్యుర్దేవతా । ఆద్యాస్త్రిస్త్రః త్రిష్టుప్ ఛందః । తతః చశస్రః జగత్యః । మన్యుదేవతా ప్రసాద సిద్ధ్యర్థే । సకల శత్రుబాధా నివృత్తి పూర్వకం । చింతిత మనోరథ సిద్ధిపూర్వకమ్ । సర్వత్ర చింతిత కార్యవిజయా ప్రాప్త్యర్థే । సర్వారిష్ట పరిహారద్వారా సర్వాభీష్ట సిద్ధ్యర్థే । ఆధివ్యాధి నివృత్తి ద్వారా । సర్వారోగ్య సిద్ధ్యర్థేచ । ధనధాన్యాద్యష్ట లక్ష్మీప్రాప్త్యర్థే । జపే వినియోగః॥

సంస్పృష్టం ధనముభయం । అంగుష్ఠాభ్యాం నమః । హృదయాయ నమః । సమాకృతమస్మభ్యం దత్తాం । తర్జనీభ్యాం నమః । శిరసేస్వాహా । వరుణశ్చమన్యుః । మధ్యమాభ్యాం నమః । శిఖాయైవషట్ । భియందధానా హృదయేషు । అనామికాభ్యాం నమః । కవచాయహుం । శత్రవః పరాజితాసః । కనిష్ఠికాభ్యాం నమః । నేత్రత్రయాయ వౌషట్ । అవ నిలయంతాం । కరతలకర పృష్ఠాభ్యాం నమః । అస్త్రాయఫట్। ఏవం హృదయాది న్యాసం కుర్యాత్ । భూర్భువస్సువరోమితి దిగ్బంధః ॥

*ధ్యానమ్ :*

యస్తే మన్యోవిధద్వజ్ర సాయక సహ ఓజః పుష్యతి విశ్వ

మానుషక్ । సాహ్యా మదాస సూర్యం త్వయా యుజా

సహస్కృతేన సహసా సహస్వతా ॥ ॥ ౧ ॥

మన్యురింద్రో మన్యురేవాసదేవో మన్యుర్హోతా వరుణో
జా తవేదాః । మన్యుం విశ ~~ఈ~~శతే మానుషీర్యాః
పాహినో మన్యో తపసా సజోషా । ॥ ౨ ॥

ఆభీహి మన్యో తవస స్తవీయాన్ తపసాయుజా విజహి
శత్రూన్ । అమిత్రహా వృత్రహా దస్యుహాచ విశ్వా వసూన్యా
భరాత్వన్నః ॥ ॥ ౩ ॥

త్వం హి మన్యో అభి భూత్యోజా స్స్వయం భూర్భామో
అభిమా తిషాహః । విశ్వ చర్షణి స్సహురిస్సహావా నస్మా స్వోజః
పృతవా సుధేహి ॥ ॥ ౪ ॥

అభాగ స్సన్నప వరేతో అస్మి తవక్రత్వా తవిషస్య ప్రచేతః।
తంత్వా మన్యో అక్రతుర్జిహీళాహం స్వాత సూర్బల
దేయాయ మేహి ॥ ॥ ౫ ॥

అయంతే అస్మ్యుపమే హ్యర్వాఙ్ప్రతీచీ నస్స హురే విశ్వధాయః।
మన్యో వజ్రిన్నభినూమావ వృత్స్వహనా వదస్యూం
ఋతవోధ్యాపేః ॥ ॥ ౬ ॥

అభిప్రేహి దక్షిణతో భవామె ధావృత్రాణి జంఘునా వభూరి।
జుహోమిలె ధరుణం మధ్వో అగ్రముఖా ఉపాంశు
ప్రథమా విభావ ॥ ॥ ౭ ॥

త్వయా మన్యో సరథ మారుజన్తో హర్షమాణా సోధృషితా

మరుత్వః। తిగ్మేషవ ఆయుధా సంశిశానా అభిప్రయంతు

నరో అగ్ని రూపాః ॥ ॥ ౮ ॥

అగ్నిరివ మన్యో త్విషిత స్సహ స్వసేవా వీర్నస్సహురే హూత

విధి। హత్వాయ శత్రూన్ విభజస్వ వేద ఓజో మిమానోవి

మృధోనుధస్వ ॥ ॥ ౯ ॥

సహస్వ మన్యో అభిమాతి మస్మె రుజన్మృణన్ ప్రమృణ

న్ప్రేహి శత్రూన్। ఉగ్రంతే పాజో నన్వారు రుధ్రే వశీ వశం

నయ స ఏక జత్వం ॥ ॥ ౧౦ ॥

ఏకో బహూనా మసి మన్య వీళితో విశం విశం యుధయె

సంశిశాధి । అకృత్తరుక్త్వయా యుజావయం ద్యుమంతం
ఘోషం విజయా యకృణ్మహే । విజేషకృదింద్ర ఇవా నవ
బ్రవో౽స్మాకం మన్యో అధిపా భవేహ । ప్రియంతే నామ
సహురే గృణీ మసివిద్మాత ముత్సంయత ఆబభూత॥ ౧౨॥
అభూత్యా సహజా వజ్రసాయక సహోభి భర్ష్యభి భూత
ఉత్తరం । క్రత్వా నోమన్యో సహమే ద్యేధి మహాదనస్య
పురుహూత సంసృజి ॥ ॥ ౧౩ ॥

సంసృష్టం ధనముభయం సమాకృత మస్మభ్యం దత్తాం
వరుణశ్చ మన్యుః । భియందధానా హృదయేషు శత్రవః
పరాజతా సో అవనిలయంతాం ॥ ॥ ౧౪ ॥

ధశ్వనాగా ధన్వనాజిం జయేమ ధన్వనా తీవ్రాస్స మదో
జయేమ । ధను శృత్రోరవ కామం కృణోతు ధన్వనా సర్వాః
ప్రదిశో జయేమ ॥ ॥ ౧౫ ॥

శాంతా పృథివీ శివ మంతరిక్షం ద్యౌర్నో దేవ్యభయన్నో అస్తు।
శివా దశః ప్రదిశ ఉద్దిశోన ఆపో విశ్వతః పరిపాంతు సర్వత॥
శ్శాంతిః శ్శాంతిః శ్శాంతిః ॥ ॥ ౧౨ ॥

శ్రీ ఆంజనేయస్వామినే నమః । శుద్ధోదక స్నానం సమర్పయామి ॥

స్నానానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి ॥

## వస్త్రము

**ఓం సౌమిత్రి ప్రాణదాత్రే నమః ।**

తం యజ్ఞం బర్హిషి ప్రౌక్షన్ । పురుషం జాత మగ్రతః।
తేన దేవా అయజంత । సాధ్యాఋషయశ్చయే ।

శ్రీ ఆంజనేయస్వామినే నమః। (ఉద్గమనీయం సమర్ప యామి) । వస్త్రయుగ్మం సమర్పయామి ॥ (వస్త్రములను సమర్పింపవలెను.)

## యజ్ఞోపవీతము

**ఓం కుంఠిత దశకంఠాయ నమః ।**

తస్మా ద్యజ్ఞా త్సర్వ హుతః । సంభృతం పృషదాజ్యమ్।
పశూగ్స్తాగ్శ్చక్రే వాయవ్యాన్ । ఆరణ్యాన్ గ్రామ్యాశ్చయే।

యజ్ఞోపవీతం పరమం పవిత్రం ప్రజాపతేర్య త్సహజం పురస్తాత్ । ఆయుష్య మగ్ర్యం ప్రతిముంచ శుభ్రం యజ్ఞోపవీతం బలమస్తు తేజః ॥

శ్రీ ఆంజనేయస్వామినే నమః । నూతన యజ్ఞోపవీతం సమర్పయామి ॥ (యజ్ఞోపవీతమును సమర్పింపవలెను.)

## గంధము

**ఓం రామాభిషేక కారిణే నమః ।**

తస్మా ద్యజ్ఞాత్సర్వహుతః । ఋచస్సామాని జజ్ఞిరే । ఛందాగ్ంసి జజ్ఞిరే తస్మాత్ । యజు స్తస్మా దజాయత ।

శ్రీ ఆంజనేయస్వామినే నమః । దివ్య శ్రీ గంధం సమర్పయామి । (తిలక ధారణం సమర్పయామి ।) (కుంకుమ నలంకరింపవలెను)

## పుష్పము

**ఓం మంత్రరచిత రామాయణాయ నమః ।**

తస్మాదశ్వా అజాయంత । యేకేచో భయాదతః । గావోహ జజ్ఞిరే తస్మాత్ । తస్మా జ్జాతా అజావయః ॥

శ్రీ ఆంజనేయస్వామినే నమః । పుష్పాక్షతాన్ సమర్పయామి ॥ (పుష్పములను, అక్షతలను సమర్పింపవలెను)

శ్లో॥ కేయూర కటకే చైవ హస్తే చిత్రాంగుళీయకమ్
మాణిక్యోల్లాసి మకుటం కుండలే హారశోభితమ్ ।
నాభౌ నాయక రత్నం చ నూపురే హార పద్మయోః
అంగుళీ ముద్రికాశ్చైవ గృహ్యంతాం అస్మదర్పితాః॥

శ్రీ ఆంజనేయస్వామినే నమః । ఆభరణాన్ సమర్ప యామి ॥ (పుష్పములను, ఆభరణములను సమర్పింపవలెను)

## అథాంగపూజ

ఓం మారుతయే నమః - పాదౌ పూజయామి
ఓం సుగ్రీవ సఖాయ నమః - గుల్ఫౌ పూజయామి
ఓం అంగదమిత్రాయ నమః - జంఘే పూజయామి
ఓం రామదాసాయ నమః - ఊరూ పూజయామి
ఓం అక్షఘ్నాయ నమః - కటిం పూజయామి
ఓం లంకాదహనాయ నమః - వాలం పూజయామి
ఓం సంజీవన నగాహర్త్రే నమః - స్కంధౌ పూజయామి
ఓం సౌమిత్రి ప్రాణదాత్రే నమః -వక్షస్థలం పూజయామి

ఓం కుంఠిత దశకంఠాయ నమః - కంఠం పూజయామి
ఓం రామాభిషేక కారిణే నమః - హస్తౌ పూజయామి
ఓం మంత్రరచిత రామాయణాయ నమః- వక్త్రం పూజయామి
ఓం ప్రసన్నవదనాయ నమః - వదనం పూజయామి
ఓం పింగళనేత్రాయ నమః - నేత్రే పూజయామి
ఓం శ్రుతిపారాయణాయ నమః - శ్రోత్రే పూజయామి
ఓం ఊర్ధ్వపుండ్రధారిణే నమః - కపోలం పూజయామి
ఓం మణికంఠ మాలికాయ నమః- శిరః పూజయామి
ఓం సర్వాభీష్ట ప్రదాయ నమః - సర్వాణ్యంగాని పూజయామి.

## శ్రీ ఆంజనేయాష్టోత్తర శతనామ స్తోత్రమ్

ఆంజనేయో మహావీరో హనుమాన్మారుతాత్మజః ।
తత్వజ్ఞానప్రదస్సీతాదేవీ ముద్రాప్రదాయకః ॥ 1

అశోకవనికాచ్ఛేత్తా సర్వమాయా విభంజనః ।
సర్వబంధవిమోక్తా చ రక్షోవిధ్వంస కారకః ॥ 2

పరవిద్యా పరీహారః పరశౌర్య వినాశనః ।
పరమంత్ర నిరాకర్తా పరయంత్ర ప్రభేదకః ॥ 3

సర్వగ్రహవినాశీ చ భీమసేన సహాయకృత్ ।
సర్వదుఃఖహరస్సర్వ లోకచారీ మనోజవః ॥ 4

పారిజాతద్రుమూల స్థస్సర్వమంత్ర స్వరూపవాన్ ।
సర్వతంత్ర స్వరూపీ చ సర్వయంత్రాత్మక స్తథా ॥ 5

కపీశ్వరో మహాకాయ స్సర్వరోగహరః ప్రభుః ।
బలసిద్ధి కరస్సర్వవిద్యా సంపత్ప్రదాయకః ॥ 6

కపిసేనా నాయకశ్చ భవిష్యచ్చతురాననః ।
కుమార బ్రహ్మచారీ చ రత్నకుండల దీప్తిమాన్ ॥ 7

వంచలద్వాలసన్నద్ధ లంబమాన శిఖోజ్జ్వలః ।
గంధర్వ విద్యాతత్త్వజ్ఞో మహాబలపరాక్రమః ॥ 8

కారాగృహ విమోక్తా చ శృంఖలాబంధ మోచకః ।
సాగరోత్తారకః ప్రాజ్ఞో రామదూతః ప్రతాపవాన్ ॥ 9

వానరః కేసరీసుతః సీతాశోక నివారకః ।
అంజనాగర్భ సంభూతో బాలార్కసదృశాననః ॥ 10

విభీషణ ప్రియకరో దశ గ్రీవ కులాంతకః ।
లక్ష్మణప్రాణదాతా చ వజ్రకాయో మహాద్యుతిః ॥ 11

చిరంజీవీ రామభక్తో దైత్యకార్య విఘాతకః ।
అక్షహంతా కాంచనాభః పంచవక్త్రో మహాతపాః ॥ 12

లంకిణీభంజన శ్రీమాన్ సింహికా ప్రాణభంజనః ।
గంధమాదన శైలస్థో లంకాపుర విదాహకః ॥ 13

సుగ్రీవసచివో ధీరశ్శూరో దైత్యకులాంతకః ।
సురార్చితో మహాతేజా రామచూడామణిప్రదః ॥ 14

కామరూపీ పింగళాక్షో వార్ధిమైనాక పూజితః ।
కబళీకృత మార్తాండ మండలో విజితేంద్రియః ॥ 15

రామసుగ్రీవ సంధాతా మహారావణ మర్దనః ।
స్ఫటికాభో వాగధీశో నవవ్యాకృతి పండితః ॥ 16

చతుర్బాహు ర్దీనబంధు ర్మహాత్మా భక్తవత్సలః ।
సంజీవన నగాహర్తా శుచిర్వాగ్మీ దృఢవ్రతః ॥ 17

కాలనేమి ప్రమథనో హరిమర్కటమర్కటః ।
దాంతశ్శాంతః ప్రసన్నాత్మా శతకంఠ మదాపహృత్ ॥ 18

యోగీ రామకథాలోల స్సీతాన్వేషణ పండితః ।
వజ్రదంష్ట్రో వజ్రనఖో రుద్రవీర్య సముద్భవః ॥ 19

ఇంద్రజిత్ప్రహితాఽమోఘ బ్రహ్మాస్త్రవినివారకః ।
పార్థధ్వజాగ్ర సంవాసీ శరపంజర భేదకః ॥ 20

దశబాహు ర్లోకపూజ్యో జాంబవత్ప్రీతివర్ధనః ।
సీతాసమేత శ్రీరామపాదసేవా దురంధరః ॥ 21

ఇత్యేవం శ్రీహనుమతో నామ్నా మష్టోత్తరం శతమ్ ।
యః పఠేచ్ఛృణుయాన్నిత్యం సర్వాన్కామ మావాప్నుయాత్॥

(ఇవికాక భక్తులు యథాశక్తి స్తోత్రములు,
సహస్రనామములు చదువుకొన వచ్చును.)

## ధూపము

**ఓం ప్రసన్నవదనాయ నమః ।**

యత్పురుషం వ్యదధుః । కతిథావ్యకల్పయన్ । ముఖం కిమస్య కౌబాహూ । కావూరూ పాదా వుచ్యేతే ॥

వనస్పత్యు ర్భవైర్దివ్యై నానాగంధైస్సుసంయుతమ్ ।
ఆఘ్రేయం సర్వదేవానాం ధూపోఽయం ప్రతిగృహ్యతామ్॥

శ్రీ ఆంజనేయస్వామినే నమః । ధూప మాఘ్రాపయామి॥

## దీపము

**ఓం పింగళనేత్రాయ నమః ।**

బ్రాహ్మణోఽస్య ముఖ మాసీత్ । బాహూ రాజన్యః కృతః । ఊరూ తదస్య యద్వైశ్యః । పద్భ్యాగ్ం శూద్రో అజాయత॥

సాజ్యం త్రివర్తిసంయుక్తం వహ్నినాయోజితం మయా ।
గృహాణ మంగళం దీపం త్రైలోక్య తిమిరాపహమ్ ॥

శ్రీ ఆంజనేయస్వామినే నమః । దీపం దర్శయామి॥
(దీపములను వెలిగించి చూపవలెను.)

## నైవేద్యం

**ఓం శ్రుతిపారాయణాయ నమః ।**

చంద్రమా మనసో జాతః । చక్షోస్సూర్యో అజాయత ।
ముఖాదింద్ర శ్చాగ్నిశ్చ । ప్రాణాద్వాయు రజాయత ॥

ఓం భూర్భువస్సువః ఓం తత్సవితుర్వరేణ్యం ।
భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ ॥

సత్యంత్వర్తేన పరిషించామి (పగలు) । ఋతం త్వర్తేన పరిషించామి (రాత్రి అయినచో) అమృతమస్తు। అమృతోపస్త రణమసి । (నివేదన చేయు పదార్థములను పుష్పపు నీటితో తడుపుచు)

శ్రీ ఆంజనేయస్వామినే నమః । ....... నైవేద్యమ్ సమర్పయామి.

ఓం ప్రాణాయ స్వాహా । ఓం అపానాయస్వాహా । ఓం వ్యానాయ స్వాహా । ఓం ఉదానాయ స్వాహా । ఓం సమానాయ స్వాహా । మధ్యే మధ్యే అమృత పానీయం సమర్పయామి । ఉత్తరాపోశనం సమర్పయామి । హస్తౌ ప్రక్షాళయామి । పాదౌ ప్రక్షాళయామి । శుద్ధాచమనీయమ్ సమర్పయామి ॥

## తాంబూలము

**ఓం ఊర్ధ్వపుండ్ర ధారిణే నమః ।**

నాభ్యా ఆసీ దంతరిక్షమ్ । శీర్ష్ణోద్యౌ స్సమవర్తత । పద్భ్యాగ్ం భూమిర్దిశ శ్శ్రోత్రాత్ । తథాలోకాగ్ం అకల్పయన్॥

పూగీఫలైస్స కర్పూరైర్నాగవల్లీ దళైర్యుతం ।
ముక్తాచూర్ణ సమాయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతామ్॥

శ్రీ ఆంజనేయస్వామినే నమః । తాంబూలం సమర్పయామి ॥

## నీరాజనము

**ఓం మణికంఠ మాలికాయ నమః ।**

సప్తాస్యాసన్ పరిధయః । త్రిస్సప్త సమిధః కృతాః । దేవా యద్యజ్ఞం తన్వానాః । అబధ్నన్ పురుషం పశుమ్ ॥

శ్రియేజాత శ్రియ అనిర్యాయ శ్రియం వయో జనితృభ్యో దదాతు । శ్రియం వసానాఽ మృతత్వ మాయన్ భవంతి సద్య స్సమిధా మితద్యూన్ ॥

శ్రియయేవైనం తచ్ఛ్రియ మాదధాతి సంతత మృచాం వషట్కృతం సంధత్తం సంధీయతే ప్రజయా పశుభిర్య ఏవం వేద । ఓం సంతత శ్రీరస్తు । సమస్త సన్మంగళాని భవంతు॥

శ్రీ ఆంజనేయస్వామినే నమః । కర్పూర ఆనంద నీరాజనం సమర్పయామి । నీరాజనానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి ॥

## మంత్రపుష్పము

ఓం  సర్వాభీష్టప్రదాయ నమః ।

వేదాహ మేతమ్ పురుషం మహాంతమ్ । ఆదిత్యవర్ణం తమసస్తుపారే । సర్వాణి రూపాణి విచిత్యధీరః । నామాని కృత్వాఽభివదన్ యదాస్తే । ధాతా పురస్తాద్య ముదాజహార। శక్రః ప్రవిద్వాన్ ప్రదిశశ్చతస్రః తమేవం విద్వానమృత ఇహ భవతి । నాన్యః పంథా అయనాయ విద్యతే ॥

(నమస్కారము చేసి)

అనన్యాశ్చింతయంతో మాం యే జనాః పర్యుపాసతే ।
తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహమ్ ॥

సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ ।
అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మాశుచః ॥

నమోఽస్త్వనంతాయ సహస్రమూర్తయే సహస్రపాదాక్షి
శిరోరు బాహవే ।

సహస్రనామ్నే పురుషాయ శాశ్వతే సహస్రకోటీ
యుగధారిణే నమః ॥

శ్రీ ఆంజనేయస్వామినే నమః । సువర్ణ దివ్య మంత్రపుష్పం సమర్పయామి ॥

త్రాహిమాంకృపయా దేవా శరణాగత వత్సల । అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ । తస్మాత్కారుణ్య భావేన రక్ష రక్ష కపీశ్వర ॥

ఆత్మ ప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి ॥

(ఆత్మ ప్రదక్షిణము చేయవలెను)

ఛత్ర చామర గీత నృత్య ఆందోళికా అశ్వారోహణ
గజారోహణ సమస్త రాజోపచారాన్ మనసా సమర్పయామి॥

(పుష్పములు సమర్పించ వలయును. )

యస్య స్మృత్యాచ నామోక్త్యా తపః పూజా క్రియాదిషు ।
న్యూనం సంపూర్ణతాం యాతి సద్యో వందే తమచ్యుతమ్॥

మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం కపీశ్వర ।
యత్పూజితం మయా దేవ పరిపూర్ణం తదస్తుతే ॥
అనయా యథాశక్తి పూజయా భగవాన్ సర్వాత్మకః ।
శ్రీ ఆంజనేయః సుప్రసన్నః సుప్రీతో వరదో భవతు ॥

(తీర్థ స్వీకారము)

శంఖమధ్యస్థితం తోయం భ్రామితం కేశవోపరి ।
అంగలగ్నం మనుష్యాణాం బ్రహ్మహత్యాదికం దహేత్ ॥
సాలగ్రామ శిలావారి పాపహారి విశేషతః ।
అశేష కృత పాపానాం ప్రాయశ్చిత్తం దినే దినే ॥
అకాల మృత్యు హరణం సర్వవ్యాధి నివారణం ।
సమస్త పాపక్షయకరం శ్రీ ఆంజనేయ పాదోదకం పిబేత్॥

లోకా స్సమస్తా స్సుఖినో భవంతు ।

(మూడు పర్యాయములు)

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః ॥

# అనుబంధము

## శ్రీ హనుమత్కవచమ్

ఏకదా సుఖమాసీనం శంకరం లోకశంకరమ్ ।
పప్రచ్ఛ పార్వతీ భక్త్యా కర్పూరధవళం శుభమ్ ॥

*శ్రీ పార్వత్యువాచ :*

భగవన్ దేవ దేవేశ శంభోశంకర శాశ్వత ।
మహాదేవ జగన్నాథ శివ విశ్వార్తి హారక ॥

సంగ్రామే సంకటే ఘోరే భూతప్రేతాదికే భయే ।
దుఃఖ దావాగ్ని సంతప్తే బంధనే వ్యాధిసంకులే ॥ 1

దారిద్ర్యే మహతి ప్రాప్తే కుష్ఠరోగేజ్వరేభ్రమే ।
చాతుర్థికే సన్నిపాతే వాతే పిత్తే కఫే తథా ।
శోకాకులేషు మర్త్యేషు కేన రక్షా భవేద్ధ్రువమ్ ॥ 2

శ్రీ రుద్ర ఉవాచ :

శృణుదేవి ప్రవక్ష్యామి లోకానాం హితకామ్యయా ।
విభీషణాయ రామేణ ప్రేమ్ణా దత్తం చ యత్పురా ॥ 3

కవచం కపినాథస్య వాయుపుత్రస్యధీమతః ।
తద్గుహ్యం సంప్రవక్ష్యామి విశేషాచ్ఛృణు సుందరి ॥ 4

ఉద్యదాదిత్య సంకాశముదారభుజ విక్రమమ్ ।
కందర్ప కోటి లావణ్యం సర్వవిద్యావిశారదం ॥ 5

శ్రీరామ హృదయానందం భక్తకల్పమహీరుహం ।
అభయం వరదం దోర్భ్యాం కలయే మారుతాత్మజం॥ 6

శ్రీరామ రామ రామేతి రమేరామే మనోరమే ।
సహస్రనామ తత్తుల్యం రామనామ వరాననే ॥ 7

ఉల్లంఘ్య సింధోస్సలిలం సలీలం
యశ్శోక వహ్నిం జనకాత్మజాయాః ।

ఆదాయ తేనైవ దదాహం లంకాం
నమామి తం ప్రాంజలిరాంజనేయమ్ ॥ 8

మనోజవం మారుత తుల్య వేగం
జితేంద్రియం బుద్ధిమతాం వరిష్ఠమ్ ।
వాతాత్మజం వానరయూధ ముఖ్యం
శ్రీరామదూతం శిరసా నమామి ॥ 9

అస్య శ్రీ హనుమత్కవచ స్తోత్ర మహామంత్రస్య । శ్రీరామ చంద్ర ఋషిః । వీరహనుమాన్ దేవతా । అనుష్టుప్ఛందః । శ్రీరామదూత ప్రీత్యర్థే జపే వినియోగః॥

ధ్యానమ్ :

హనుమా నంజనాసూనుః వాయుపుత్రో మహాబలః
రామేష్టః ఫల్గుణ సఖః పింగాక్షో ఽ మితవిక్రమః ।
ఉదధి క్రమణశ్చైవ సీతాశోక వినాశకః
లక్ష్మణ ప్రాణదాతా చ దశగ్రీవస్య దర్పహా ॥ 1

ద్వాదశైతాని నామాని కపీంద్రస్య మహాత్మనః ।
స్వాపకాలే పఠేన్నిత్యం యాత్రాకాలే విశేషతః ॥ 2

తస్య మృత్యుభయం నాస్తి సర్వత్ర విజయీ భవేత్ ।
స్ఫాటికాభం స్వర్ణకాంతిం ద్విభుజం చ కృతాంజలిమ్ ॥3

కుండలద్వయ సంశోభి ముఖాంభోజం హరిం భజేత్ ।
ఆంజనేయ మతిపాటలాననం కాంచనాద్రి కమనీయ విగ్రహం ।
పారిజాత తరుమూల వాసినం భావయామి పవమాననందనమ్॥

యత్ర యత్ర రఘునాథ కీర్తనం
తత్ర తత్ర కృతమస్తకాంజలిమ్ ।
బాష్పవారి పరిపూర్ణలోచనం
మారుతిం నమత రాక్షసాంతకమ్ ॥ 5

మనోజవం మారుత తుల్య వేగం ।
జితేంద్రియం బుద్ధిమతాం వరిష్ఠమ్ ।
వాతాత్మజం వానరయూథ ముఖ్యం ।
శ్రీరామదూతం శిరసా నమామి ॥ 6

విజయం లభతే సత్యం పరం సౌఖ్యమవాప్నుయాత్ ।
భూతప్రేత పిశాచైశ్చ బ్రహ్మ రాక్షసదర్శనే ॥ 7

సింహవ్యాఘ్రభయే ప్రాప్తే శత్రుశస్త్రాస్త్రపంజరే ।
దుఃఖే మహారణే చైవపిశాచ గ్రహపాతకే ॥ 8

శతవారం పఠేన్నిత్యం మండలం భక్తి తత్పరః ।
సర్వసౌఖ్య మవాప్నోతి త్రిసంధ్యం రామపోషితః ॥ 9

అపరాజితపింగాక్ష నమస్తే రామపూజిత ।
ప్రస్థానం చ కరిష్యామి సిద్ధిర్భవతు మే సదా ॥ 10

ఆయుః ప్రజ్ఞాయశోలక్ష్మీః శ్రద్ధా పుత్రాస్సుశీలతా ।
ఆరోగ్యం దేహసౌఖ్యం చ కపినాథ నమోస్తుతే ॥ 11

దీనే మయి దయాం కృత్వా మమ దుఃఖం వినాశయ ।
ఐశ్వర్యం పుత్రలాభం చ లక్ష్మీం దేహి సదాప్రభో ॥ 12

త్వత్పాద మమలద్వంద్వం వినా నాన్యం భజామ్యహమ్ ।
న్యూనాతిరిక్తం యత్కించిత్ తత్సర్వం క్షంతుమర్హసి ॥ 13

మాతా త్వం చ పితాత్వం చ భ్రాతాత్వం చ ప్రభుర్మమ।
త్వామేవ శరణం ప్రాప్తం రక్షమాం కరుణానిధే ॥ 14
నానావిఘ్నాంశ్చ రోగాంశ్చ నాశయత్వం సదామమ ।
త్రిలక్షం హనుమన్నామ యో జపేత్భక్తిత్పరః ॥ 15
రాజద్వారే మహాఘోరే భయం నైవారి సంకటే ।
బ్రహ్మరాక్షస భూతానాం భయ లేశో న విద్యతే ॥ 16

# శ్రీ హనుమాన్ చాలీసా

అతులిత బలధామం స్వర్ణశైలాభదేహం
దనుజవనకృశానుం జ్ఞానినా మగ్రగణ్యమ్ ।
సకలగుణనిధానం వానరాణా మధీశం
రఘుపతిప్రియభక్తం వాతజాతం నమామి ॥
